తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
5 జనవరి 2025
సంపుటి : 02
సంచిక : 201
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి  పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉంది
- గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ

వెనకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫలితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపోయిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నా -మిగతా 3 లో



## తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి

హైదరాబాద్,తరంగాలు

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. -మిగతా 3 లో

## వ్యవసాయ భూములకే రైతుభరోసా



- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సీఎం రేవంత్

హైదరాబాద్,తరంగాలు

తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన -మిగతా 3 లో



## వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు


- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- ఆలస్యంగా 250 విమానాల రాకపోకల

న్యూఢిల్లీ,

చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢిల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన -మిగతా 3 లో

## చిన్నచిన్న తప్పిదాలతోనే ఓడిపోయాం

- కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి
- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు



హైదరాబాద్,తరంగాలు

కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. -మిగతా 3 లో



## హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

- ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు
- బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ

హైదరాబాద్,

ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల -మిగతా 3 లో

## ఢిల్లీ ఎన్నికల కోసం 29 మందితో బీజేపీ జాబితా



- సీఎం అతిషిపై బరిలో రమేశ్ బిధూరి
- ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ పోటీ

న్యూఢిల్లీ, తరంగాలు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం భారతీయ జనతా పార్టీ  29 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి ఆప్ అభ్యర్థి రమేష్ బిధూరిని బీజేపీ నిలబెట్టింది.ఈ జాబితాలో బీజేపీ న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మను బరిలోకి దింపింది. ఆప్ అభ్యర్థి అరవింద్ కేజ్రీవాల్‌పై పర్వేష్ వర్మ పోటీ చేయనున్నారు. -మిగతా 3 లో

## స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

- బీసీ నినాదంతో బీఆర్ఎస్ యత్నం
- మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

హైదరాబాద్,

బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. -మిగతా 3 లో

# గంగూలీ కుమార్తె సనాకు త్రుటిలో ప్రమాదం



**కోల్‌కతా, తరంగాలు**
మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ కుమార్తె సనాకు త్రుటిలో ప్రమాదం తప్పింది. సనా ప్రయాణిస్తున్న కారును వేగంగా వచ్చిన ఓ బస్సు అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాద ఘటన బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని డౌమండ్ హార్బర్‌లో శుక్రవారం రాత్రి జరిగింది. సనా తన కారులో బెహలా చౌరస్తాలో వెళ్తుండగా.. కోల్‌కతా నుంచి రాయ్‌చక్ వెళ్తున్న బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సమయంలో సనా డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్నారు. అయితే ఈ ప్రమాదం నుంచి సనా, ఆమె డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కారును ఢీకొట్టిన వెంటనే బస్సు వేగంగా ముందుకు వెళ్లగా.. కారు డ్రైవర్ దాన్ని వెంబడించారు. కొంత దూరం వెళ్లిన తర్వాత బస్సును అడ్డగించి.. సనా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు

## శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్




**హైదరాబాద్,తరంగాలు**
శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా దిగింది. ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. గుర్తించిన పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతి కోరారు. ఎమర్జెన్సీ తీవ్రతను గుర్తించిన ఏటీసీ అధికారులు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. దీంతో విమానం సేఫ్‌గా ల్యాండవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో సిబ్బందితోపాటు 144 మంది ప్రయాణిస్తున్నారు.
గత నెల 21న శంషాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. చెన్నై నుంచి పుణె వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన విమానం శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దట్టమైన పొగమంచు కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం సుమారు మూడు గంటల పాటు ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. అనంతరం విమానాన్ని పైలట్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణిస్తున్నారు.

# విద్యార్థి ప్రాణం తీసిన క్లాస్‌మేట్ల గొడవ



**న్యూఢిల్లీ, తరంగాలు**
ఒక విద్యార్థి, అతడి క్లాస్‌మేట్ మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో స్కూల్ ముగిసిన తర్వాత క్లాస్‌మేట్ మరికొందరితో కలిసి కత్తితో అతడిపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన ఆ విద్యార్థి మరణించాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం షకర్‌పూర్ ప్రాంతంలోని రాజకీయ సర్వోదయ బాల విద్యాలయంలో క్లాసులు ముగిసిన తర్వాత కొందరు విద్యార్థులకు ఎక్స్‌ట్రా క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా 14 ఏళ్ల ఇషు గుప్తా మరో విద్యార్థి కృష్ణతో తీవ్ర వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో క్లాస్ ముగిసిన తర్వాత కృష్ణ మరో ముగ్గురు స్టూడెంట్స్‌తో కలిసి స్కూల్ బయట ఇషు గుప్తాపై దాడి చేశాడు. ఈ సందర్భంగా ఒక వ్యక్తి కత్తితో అతడ్ని పొడిచాడు. కాగా, తీవ్రంగా కత్తి గాయమైన ఇషు గుప్తాకు స్కూల్ సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ స్టూడెంట్ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. హత్యకు గురైన విద్యార్థి ఇషు గుప్తా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఐదుగురు మైనర్ బాలురు, 19, 31 ఏళ్ల వయస్సున్న మరో ఇద్దరు వ్యక్తులతో సహా ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బైడెన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన ట్రంప్

**–కార్టర్ మరణంతో 30 రోజులు జెండా అవనతం**



**న్యూయార్క్,తరంగాలు**
అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ ఇటీవల కన్నుమూసిన నేపథ్యంలో 30 రోజుల పాటు జాతీయ జెండాను అవనతం చేయాలని ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తప్పుబట్టారు. అంతేకాక దీనిపై అమెరికన్లు సంతోషంగా లేరని వ్యాఖ్యానించారు. ఈమేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్ట్ చేశారు.'నేను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించే సమయంలో జాతీయజెండా అవనతం చేసి ఉంటుంది. ఇది చాలా గొప్ప విషయంగా వారు భావిస్తున్నారు. ఎందుకంటే వాస్తవంగా వారికి దేశం అంటే ప్రేమ లేదు. అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మీ కార్టర్ మరణం కారణంగా.. కాబోయే అధ్యక్షుడి ప్రారంభానికి జెండా అవనతమై ఉండటం బహుశా ఇది మొదటిసారి కావచ్చు. ఎవరూ దీన్ని చూడాలని అనుకోరు. ఈ నిర్ణయంపై ఏ అమెరికన్ సంతోషంగా లేరు' అని ట్రంప్ రాసుకొచ్చారు. మరోవైపు.. తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించే ఆలోచన లేదని వైట్‌హౌస్ ప్రతినిధి కరీన్ జిన్ పియర్ పేర్కొన్నారు. ఇక, ట్రంప్ జనవరి 20న అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. జిమ్మీ కార్టర్ అనారోగ్య కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో తుదిశ్వాస విడిచినట్లు ఆయన తనయుడు జేమ్స్ ఇ.కార్టర్ 3 తెలిపారు. 1977-1981 మధ్య కాలంలో అగ్రరాజ్యానికి 39వ అధ్యక్షుడిగా కార్టర్ పని చేశారు.

# చైనాలో కొత్త వైరస్ కలకలం !

**– నిశితంగా పర్యవేక్షిస్తున్నామన్న కేంద్రం**



**బీజింగ్ తరంగాలు**
చైనాలో కొత్త వైరస్ కలకలం సృష్టిస్తోంది. కొత్త రకమైన ఇన్ఫెక్షన్ దేశవ్యాప్తంగా వ్యాప్తి చెందుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆస్పత్రులన్నీ రోగులతో కిక్కిరిసి పోతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి కానీ చైనా లేదా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇంతవరకు ఈ వార్తలను ధృవీకరించలేదు. ఈ వైరస్‌ను 'మెటా న్యుమో వైరస్' (ఎంవిపి) గా పిలుస్తున్నారు. ఈ వైరస్‌ను 2001లోనే గుర్తించారని అంటున్నారు. వందలాదిమందికి దీని బారిన పడ్డారని తెలుస్తోంది. చాలామంది జలుబు, దగ్గు, శ్వాసకోశ సంబంధిత ఇబ్బందులుతో బాధపడుతున్నారు. ఈ వైరస్ లక్షణాలుగా వీటిని భావిస్తున్నారు. ఉత్తర చైనాలో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా వుంది. ఈ నేపథ్యంలో చైనాలో పరిస్థితులపై ఆసియా దేశాలు దృష్టి సారించాయి. కరోనాకు ఎలాంటి లక్షణాలైతే వున్నాయో ఆలాంటి లక్షణాలే ఈ వైరస్‌లో కూడా కనిపిస్తున్నాయని, రోగ నిరోధక శక్తి వున్నవారు ఎక్కువగా వీటి బారిన పడే అవకాశం వుందని డాక్టర్లు చెబుతున్నారు. డిసెంబరు 16నుండి 22 వరకు ఈ వారంలో అంటువ్యాధుల బారిన పడిన వారి సంఖ్య కూడా భారీగానే వుందని మీడియా వార్తలు పేర్కొంటున్నాయి. చైనాలో వైరస్ వార్తలను నిశితంగా పరిశీలిస్తున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ పేర్కొంది. చైనాలో శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడేవారి సంఖ్య పెరిగినట్లు తెలుస్తోందని అన్నారు. 14ఏళ్ళలోపు వయస్సు గల పిల్లల్లో హ్యూమన్ మెటా న్యుమోవైరస్ (హెచ్‌ఎంవిపి) కేసులు పెరిగాయి. అంతర్జాతీయ సంస్థలతో దీనిపై నిరంతరంగా మాట్లాడుతున్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి) అధికారి ఒకరు తెలిపారు. భారత్‌లో ఇప్పటివరకు ఇలాంటి కేసులేవీ లేవని డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అతుల్ గోయల్ విలేకర్లకు చెప్పారు.

# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

**–ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి**
**–తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు**
**–ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ**



**న్యూఢిల్లీతరంగాలు**
కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై
ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప

# వ్యవసాయ భూములకే రైతుభరోసా

(మొదటి తరువాయి)

భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినెట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్

(మొదటి తరువాయి)

గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు

# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం

(మొదటి తరువాయి)

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోఢీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించుకోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

# చిన్నచిన్న తప్పిదాలతోనే ఓడిపోయాం.

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

# వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

(మొదటి తరువాయి)

పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)



తవరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

# స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం

(మొదటి తరువాయి)

పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పొగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి.

# ఢిల్లీ ఎన్నికల కోసం 29 మందితో బీజేపీ జాబితా

ఈ స్థానంలో సందీప్ దీక్షిత్‌ను కాంగ్రెస్ బరిలోకి దింపింది. మరోవైపు దుష్యంత్ గౌతమ్ కరోల్ బాగ్ నుంచి, మంజిందర్ సింగ్ సిర్సా రాజౌరీ గా÷-డ్గ÷న్ నుంచి, కైలాష్ గెహ్లాట్ బిజ్వాసన్ నుంచి పోటీ చేయనున్నారు. కరోల్ బాగ్ నుంచి దుష్యంత్ గౌతమ్, రాజౌరీ గా÷-డ్గ÷న్ నుంచి మంజిందర్ సింగ్ సిర్సా, బిజ్వాసన్ నుంచి కైలాష్ గెహ్లాట్, గాంధీ నగర్ నుంచి అరవిందర్ సింగ్ లవ్లీ సహా పలువురికి టిక్కెట్లు ఇవ్వబడ్డాయి. ముఖ్యమంత్రి అతిషిపై కల్కాజీ స్థానం నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు అల్కా లాంబా పోటీ చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ శుక్రవారం ప్రకటించింది. అల్కా కాంగ్రెస్‌ను వీడి 2013లో ఆప్‌లో చేరి 2015లో చాందినీ చౌక్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019లో మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. గత ఎన్నికల్లో చాందినీ చౌక్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ 48 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ముందుగా రెండు జాబితాలను విడుదల చేసి 47 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాపై జంగ్‌పురా నుంచి ఫర్హాద్ సూరీని కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించింది. కాగా, బీజేపీ సర్దార్ తర్విందర్ సింగ్ మార్వాను రంగంలోకి దించింది.

## సంపాదకీయం

# మధ్యతరగతి 'మన్మోహనం'!

డాక్టర్ మన్మోహన్ సింగ్ గత నెల 26న 92 ఏళ్ల వయసులో కీర్తిశేషుడు అయ్యారు. జూన్ 21, 1991న కేంద్ర ఆర్థిక మంత్రిగా డాక్టర్ సాబ్ ప్రమాణం చేసిన రోజు నుంచి ఆయనతో ఏర్పడ్డ నా అనుబంధం ముగిసిపోయింది. మన్మోహన్ సింగ్ గురించి ఆయన మాటల్లోనే చెప్పాలంటే ఒక 'యాదృచ్ఛిక ఆర్థిక మంత్రి'. పీవీ నరసింహారావు తొలుత తన ఆర్థిక మంత్రిగా ప్రముఖ విద్యావేత్త, ఆర్థికవేత్త ఐ.జి.పటేల్‌ను నియమించేందుకు ప్రాధాన్యమిచ్చారు. అయితే పటేల్ నిరాకరించి, ఆ పదవికి డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరును సూచించారు. నీలిరంగు తలపాగాతో, హుందాతనం ఉట్టి పడుతున్న ఒక సిక్కు పెద్ద మనిషి ముందు వరుసలో కూర్చొని ఉండడం చూసి ఎంతో మంది విస్మయం చెందారు. ఆ గౌరవనీయుడు కేబినెట్ మంత్రిగా పదవీ ప్రమాణం చేయనున్నారనేది స్పష్టమయింది. అయితే ప్రధానమంత్రి ఆయనకు ఏ మంత్రిత్వ శాఖ కేటాయించనున్నారు? అందరిలో ఆసక్తి, ఉత్కంఠ నెలకొన్నాయి. కొద్ది గంటలలోనే ఆయన నార్త్ బ్లాక్ (ఆర్థిక మంత్రిత్వశాఖ నెలవు)లో కనిపించారు జూలై 1, 1991న రిజర్వ్ బ్యాంక్ తొలి దశ రూపాయి విలువ తగ్గింపును ప్రకటించింది. జూలై 3 ఉదయం ప్రధానమంత్రి నన్ను తన కార్యాలయానికి పిలిచి, తన కేబినెట్ సహచరులు కొంతమంది రూపాయి విలువ తగ్గింపుపై వ్యక్తం చేసిన భయ సందేహాలు (నిజానికి ఇవి నరసింహారావువే) నాకు తెలిపారు. నేను పాత పాటే పాడాను. రూపాయి విలువ వాస్తవ విలువ కంటే అధికంగా ఉన్నదని, ఫలితంగా ఎగుమతులు దెబ్బ తింటున్నాయని, విదేశీ మారక ద్రవ్య నిల్వలు అడుగంటాయని, విదేశీ మదుపుదారులు మన దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు జంకుతున్నారని వగైరా వగైరా చెప్పాను. రూపాయి విలువను మరొకసారి తగ్గించవలసి ఉన్నదని వివరిస్తూ ఆర్థికమంత్రి వద్దకు వెళ్లి రెండవ దశ రూపాయి విలువ తగ్గింపును నిలిపివేయడం సాధ్యం కానిపక్షంలో వాయిదా అయినా వెయ్యాలని ఆయన్ను అభ్యర్థించాలని నాకు చెప్పారు. పీవీ ఇలా మన్మోహన్ వద్దకు పంపుతున్న దూతను నేను ఒక్కడినే కాదన్న భావన నాలో నిశ్చితంగా ఏర్పడింది. సంశయాగ్రస్తుడిని అయినప్పటికీ నార్త్ బ్లాక్‌కు వెళ్లాను. ఆర్థికశాఖ అధికారులు నన్ను సాదరంగా మంత్రి వద్దకు తీసుకువెళ్లారు. మన్మోహన్ సింగ్‌తో అదే నా మొదటి అధికారిక సమావేశం. ప్రధానమంత్రి సందేశాన్ని ఆయనకు తెలియజేశాను. అది ఆదేశం కానే కాదని, అభ్యర్థన మాత్రమేనని స్పష్టంగా చెప్పాను. ఆ సందేశం, బహుశా సందేశవాహకుడు విషయమై కూడా మన్మోహన్ దిగ్భ్రమ చెందినట్టు కనిపించారు. అది ఆయన ముఖంలో స్పష్టంగా ద్యోతకమయింది. నేను చెప్పింది ఆయన శ్రద్ధగా విని, రెండో దశ రూపాయి విలువ తగ్గింపు నిర్ణయాన్ని ఆ రోజు ఉదయం పది గంటలకు మార్కెట్లు ప్రారంభమైన కొద్ది నిమిషాలకే తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ సి. రంగరాజన్‌తో మన్మోహన్ ఎలా మాట్లాడిందీ, ఆయన మాటలకు ప్రతిస్పందనగా 'వెన్వెంటనే ఆ నిర్ణయాన్ని అమలుపరచనున్నట్టు' రంగరాజన్ చెప్పిన మాటలు ఇప్పుడు ఆ చరిత్రాత్మక నిర్ణయానికి సంబంధించిన గాథావళిలో భాగంగా ఉన్నాయని మరి చెప్పనవసరం లేదు. ఈ రూపాయి విలువ తగ్గింపు ఉదంతంతో యాదృచ్ఛిక ఆర్థికమంత్రి అయిన మన్మోహన్ సింగ్ ఎంత దృఢసంకల్పుడు అన్నది స్పష్టమయింది. తాను సరైనది అనుకున్న నిర్ణయాన్ని ఆయన ఎంత దీక్షా దక్షతలతో అమలుపరుస్తారో ఆ తొలిరోజుల్లోనే విశదమయింది. మన్మోహన్ ఎంత దృఢసంకల్పుడో కొద్ది సంవత్సరాల అనంతరం ప్రభుత్వ మనుగడ ప్రమాదంలో పడినప్పుడు మరోసారి అందరికీ తెలిసివచ్చింది. ప్రతిపాదిత భారత్%–%అమెరికా పౌర అణు ఒప్పందానికి వామపక్షాల నుంచి ముఖ్యంగా సీపీఎం నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. అమెరికాతో ఆ ఒప్పందాన్ని ఖరారు చేసుకుంటే యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తామని సీపీఎం ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరత్ కటువుగా హెచ్చరించారు. ప్రధానమంత్రిని, ప్రతిపాదిత పౌర అణు ఒప్పందాన్ని సమర్థిస్తున్న కాంగ్రెస్ నాయకులు పలువురు ఆ ఒప్పందం కోసం ప్రభుత్వాన్ని త్యాగం చేయవలసి రావడం పట్ల అభ్యంతరాలు తెలిపారు. ప్రభుత్వం మెజారిటీని కోల్పోతే ఆ ఒప్పందం సైతం రద్దయిపోతుంది కదా అని వారు వాదించారు. అయినప్పటికీ మన్మోహన్ సింగ్ దృఢవైఖరితో నిలబడ్డారు. ఆ ఒప్పందాన్ని త్యజించాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేస్తే మన్మోహన్ ప్రధానమంత్రి పదవి నుంచి వైదొలగవలసివస్తుందనేది స్పష్టం. మన్మోహన్ వాదన సబబైనదని నేను విశ్వసించాను. ఈ కారణంగా ఇతర పార్టీల నుంచి మద్దతు తీసుకునే అవకాశాలను అన్వేషించాలని ఆయనకు సూచించాను. ఈ విషయంలో ఆయన చాలా తెలివిగా వ్యవహరించారు. తొలుత ప్రతిపాదిత అణు ఒప్పందాన్ని సమర్థిస్తూ ఒక ప్రకటన చేయాలని మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు మన్మోహన్ నచ్చచెప్పారు. కలాం ప్రకటన ఆలంబనతో ములాయంసింగ్ యాదవ్, సమాజ్‌వాది పార్టీ మద్దతును సాధించగలిగారు. ములాయం మద్దతుతో వామపక్షాల దబాయింపులను మన్మోహన్ గట్టిగా ఎదుర్కొన్నారు. లోక్‌సభలో విశ్వాస పరీక్షలో విజయం సాధించారు. దీంతో భారత్%–%అమెరికా పౌర అణు ఒప్పందం ఆమోదానికి అవరోధాలు పూర్తిగా తొలగిపోయాయి. కాంగ్రెస్‌కు వామపక్షాలు తమ మద్దతును ఉపసంహరించుకున్న తరువాత మన్మోహన్ తన స్వతస్సిద్ధ స్వభావానికి అనుగుణంగా ఆ పార్టీ నాయకులను ఎప్పటిలాగానే అమితంగా గౌరవించారు. వారితో సుహృద్భావపూర్వక సంబంధాలు కొనసాగించారూ"= మన్మోహన్ సింగ్ సంపూర్ణ మద్దతులేని పక్షంలో వివిధ ప్రజా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను యూపీఏ ప్రభుత్వాలు రూపొందించి, అమలుపరచడం సాధ్యమయ్యేది కాదన్న వాస్తవం చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ముఖ్యంగా రెండు పథకాలను ప్రత్యేకంగా ప్రస్తావించవలసి ఉన్నది. అవి: వ్యవసాయ రుణాల మాఫీ (2008), ఆహార హక్కు కార్యక్రమం (2013). ఈ రెండు సంక్షేమ కార్యక్రమాలను మన్మోహన్ చాలా గట్టిగా సమర్థించారు. వాటి ఆవశ్యకత విషయమై శక్తిమంతమైన వాదనలు చేశారు. వాటి అమలు ప్రభావం ద్రవ్యలోటుపై ఎలా ఉంటుందనే విషయాన్ని జాగ్రత్తగా గమనిస్తుండాలని నాకు ఆయన సూచించారు. స్థూల ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం లేని పక్షంలో ఏ సంక్షేమ కార్యక్రమాన్నీ అమలుపరచడం సాధ్యంకాదన్న వాస్తవాన్ని ఆయన సదా గుర్తుంచుకునేవారు. ఈ ఆర్థిక పరిజ్ఞానం విషయంలో ఆయనకు సాటివచ్చే రాజకీయవేత్త మరెవరూ లేరు. ద్రవ్యలోటు భర్తీ లక్ష్యాలను పరిపూర్తి చేసినప్పుడే సంక్షేమ కార్యక్రమాలకు ఆయన ఆమోదం తెలిపేవారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ స్వాభావికంగా సంస్కర్త అయినప్పటికీ పేదల శ్రేయస్సును ఎట్టి పరిస్థితులలోను విస్మరించేవారు కాదు. సంక్షేమ పథకాలను ఆయన ఎంతగానో ప్రోత్సహించారు ఆర్థిక సంస్కరణలు సంక్షేమ చర్యలు ఏక సమయంలో అమలుకావలసిన అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని ఆయన మాకు బోధించారు.

# ఎక్కడకి పోతున్నాం!




గురుఃబ్రహ్మ గురుర్విష్ణు గురుదేవో మహేశ్వరా!' అని కదా మన పూర్వీకులు బోధించారు. మరిప్పుడు ఏం జరుగుతోంది! ధర్మాన్ని, భక్తిని, సంప్రదాయాన్ని గౌరవిస్తాము అని చెప్పేవారు వ్యవహరించే తీరుచూస్తే అసహ్యమేయడమే కాదు ఎటుపోతున్నాం మనం? అనే భయం కలుగుతోంది. బ్రహ్మ, విష్ణు మహేశ్వరులను పక్కన పెట్టి, కనీసం పెద్దలనే మర్యాద కూడా లేని ఒక మౌఢ్య సంస్కతిలోకి ఈడ్చుకు పోవటాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నాము. ఇది భారతీయ సంప్రదాయం అని గొప్పలకుపోయే వాగాడంబరపు మూకల మూర?చేష్టల భాగోతం. ఎక్కడా ఇలాంటి వైపరీత్యాలను చూడము. ఒక గురువుతోని శిష్యుని కాళ్లు పట్టించే శిక్షకు ఒడిగట్టటాన్ని. కాళ్లు పట్టుకుని వేడుకోవాల్సినంత నేరం ఘోరం ఆ గురువుగారు ఏం చేశాడు! కొట్టాడా, తిట్టాడా, అవమాన పరిచాడా! సాధారణంగా బడిలో ఉపాధ్యాయులు చేసే పనే చేశాడు. ఎందుకు చదవలేదని నిలదీశాడు. నిలుచోబెట్టాడు. అడిగాడు. అంతే! ఇది ఎక్కడైనా జరుగుతుంది. కాకుంటే, ఆ పిల్లవాడు అయ్యప్పమాల వేసుకుని ఉన్నాడు. మాల వేసుకుని తరగతి గదికొచ్చేది చదువుకోసమే కదా! లేదంటే అక్కడ కూడా అయ్యప్పను కొలవడానికా! మాలధారణ చేసినవాడికి చదువు చెప్పడం, చదువు రాకపోతే నిలబెట్టడం నేరమా?

రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణితం బోధిస్తూ ఒక విద్యార్థిని నిలబెట్టాడు. దీన్ని సాకుగా తీసుకుని మాలవేసుకున్న విద్యార్థిని నిలబెడతారా అని, ఆ ఉపాధ్యాయుడు దళితు డైనందున అతనిపై భక్తి ముసుగులో దాడిచేసి కక్షపూరితంగా బహిరంగంగా విద్యార్థి కాళ్లు మొక్కించడం, దుర్భాషలాడటం అత్యంత హేయమైన చర్య. ధర్మరక్షకులుగా చెప్పుకుంటూ గూండాయిజానికి పాల్పడడం దుర్మార్గం. ఇది గురు శిష్యం సంబంధాలపై తీవ్ర ప్రభావాన్ని చూపే దాడి. అంతేకాదు, దళితవర్గాల ఉన్నతిని, ఆత్మగౌరవాన్ని సహించలేని వారి వికృత చేష్ట. భక్తి ముసుగులో అల్లరిమూకలు దేశవ్యాపితంగానే ప్రజల మధ్య విద్వేషాలను, విభజనలను సృష్టించి, విధ్వంసాలకు పాల్పడుతు న్నారు. అందులో భాగంగానే మన రాష్ట్రంలో కూడా ఈ విష సంస్కృతికి బీజాలు వేస్తున్నారు. వీటిని చిన్న చిన్న ఘటనలుగానే చూస్తే, ముందు ముందు ఎదురయ్యే ప్రమాదాలను పసిగట్ట నట్టే లెక్క. ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచితంగా చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసు కుంటే, వీరి కుసంస్కార పరంపర మనకర్థమవుతుంది. అధికారంలో ఉన్నవాళ్లెవరూ ఇలాంటి వాటిని ఖండించక పోవటాన్ని మనం గమనించాలి. క్రమక్రమంగా రాజ్యాంగపు ప్రజాస్వామిక విలువలపై జరుగుతున్న దాడి విస్తరించడం కనపడుతుంది.

గురువులమీదే కాదు, భావ వ్యక్తీకరణలపైనా, పుస్తక రచనలపైనా, పుస్తక విక్రయాలపైనా, రచయితల, కవులపైనా తీవ్రమైన దాడులకు తెగబడుతున్న సంఘటనలు మనఇంటి ముందుకూ వచ్చేశాయి. నాడు పన్సారే, కల్బుర్గీ, గౌరీలంకేశ్‌లను హతమార్చారు. ఇప్పుడు ఏం రాయాలో, ఏం రాయవద్దో నిర్దేశిస్తూ హెచ్చరికలకు దిగుతున్నారు. ఈ మౌఢ్యం, మూర?త్వం చైతన్యయుతమైన తెలంగాణకు పాకిందని ఈ మధ్య జరిగిన కొన్ని ఘటనలు రుజువు చేస్తున్నాయి. ఈ మధ్య బుక్‌ఫెయిర్‌లోని ఒక స్టాల్‌లో 'తిరుపతి బాలాజీ బౌద్ధ క్షేత్రమే!' పుస్తకం, దాన్ని ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు మరాఠీ, ఇంగ్లీష్ రచయిత కె. జమనాదాస్ 1991లో రాశాడు. ఆ పుస్తకం హిందువులకు వ్యతిరేకమయిందని, దీన్ని అమ్మటం నేరమని పెద్ద గలాటా చేసి స్టాల్ నిర్వాహకుడు 'వీక్షణం' సంపాదకులు వేణుగోపాల్‌పై దాడికి పూనుకోవడం, తర్వాత సామాజిక మాధ్యమంలో బెదిరింపులకు, తిట్లకు ఎగబడటం అత్యంత దారుణమైన విషయం. వైష్ణవాలయాలు శైవాలయాలుగా, శైవాలయాలు వైష్ణవాలయాలుగా, పాలకుల మతాచారాలను బట్టి మారిన చరిత్ర చదువరులకు తెలుసు. ధనాగారాలుగా ఉన్న ఆలయాలను వాటికోసం ధ్వంసం మొనర్చడమూ చరిత్రలో చూస్తాము. భిన్నమైన అభిప్రాయాల మధ్య వాదనలు, చర్చలు చేయడం సంప్రదాయంలో ఉంది. ఎవరివాదం వారికుంటుంది. కానీ నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో నాదే చలామణి కావాలని దాడులకు తెగ బడటాన్ని ఎట్టి పరిస్థితులలోనూ అనుమతించకూడదు. ఇవి మత దురహంకారుల దుశ్చర్యలు. అంతకుముందు వరంగల్‌లో రచయితల చర్చాగోష్టిపైనా దాడిచేసి బెదిరించిన ఘటనా జరిగింది. భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోవటం ఈ పదేండ్ల నుండి పెరగటమే కాక విస్తరిస్తోంది.

అంతేకాదు, మొన్న స్వయానా మహారాష్ట్ర మంత్రి నితీష్‌రాణే బహిరంగసభలో మాట్లాడుతూ 'కేరళ రాష్ట్రం మినీ పాకిస్థాన్' అని అభివర్ణించడం పూర్తిగా విద్వేషాలను రెచ్చగొట్టడం కోసం చేసినవి. లౌకికవాదానికి, మత సామరస్యానికి నెలవుగా ఉన్న కేరళపై ఇలాంటి దేశద్రోహ వ్యాఖ్యలు చేయడం ఉన్మాద, విద్వేష శక్తులకు అలవాటైపోయింది. తెలంగాణ నేలపైకీ పాకుతున్న ఈ ఉన్మాదాన్ని చైతన్యయుతంగా తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపై ఉంది.

# ఎదురుదాడి రాజకీయాలు !



తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు.

# మావోయిస్టులు స్వార్ధ ప్రయోజనాలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

**-ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎస్పీ రోహిత్ రాజ్**





**పినపాక ఆర్ సి /పినపాక**
ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యాన్ని మించిన సంపద మరొకటి లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పినపాక మండలం పిట్టతోగు గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎస్పీ, సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ప్రముఖ వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు పలు రకాల రక్త పరీక్షలు జరిపి సిబ్బందికి అవసరమైన వైద్య సలహాలు అందించారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తలతోనే వాటికి దూరంగా ఉండొచ్చని వైద్యులు సూచించారు.వ్యాధుల కాలంలో టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు సోకినపుడు తీసుకునే ఆహారం విషయంలో పూర్తిస్థాయి జాగ్రత్తలు తీసుకోవాలాన్నారు.చిన్నసమస్య వచ్చినా వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్స పొందాలన్నారు. రోగాలు సోకినపుడు మాంసాహారాలను దూరంగా ఉండాలని కోరారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు.జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామంలోని యువత, పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. మావోయిస్టులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని ఆదివాసి ప్రజలను కనీస సౌకర్యాలకు దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టులకు మనుగడ లేక మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని తెలియజేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం యువతకు వాలీబాల్ కిట్లను, విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఎడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రాజ్ కుమార్, రాజేందర్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పినపాక లో పర్యటించిన సహకార సంఘ జిల్లా చైర్మన్



**పినపాక ఆర్ సి /తరంగాలు**
ఖమ్మం డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు పినపాక మండలం లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా శనివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు పాక్స్ పినపాక చైర్మన్ రవి శేఖర వర్మ, సెక్రెటరీ, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. .సిబ్బంది నుండి సొసైటీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవి శేఖర్ వర్మ సొసైటీ కార్యాలయం చుట్టూ ప్రహరీ గోడ , కరకగూడెంలో గోదాం నిర్మాణమునకు అనుమతి ఇవ్వవలసింది గా వినతి పత్రాలను అందించారు . పునర్విభజనలో భాగంగా పాక్స్ పినపాక(సొసైటీ) మూడు భాగాలుగా చేయుటకు తీర్మానించి పంపించడం జరిగినదని ఆయనకు తెలియజేశారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ సీఈఓ సునీల్, సిబ్బంది పాల్గొన్నారు.

# రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలు




**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి4,తరంగాలు**
హైదరాబాద్ రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలు హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి డాక్టర్ నాగేంద్రరావు ఈ ఎస్ ఐ హాస్పిటల్, డాక్టర్. గంపల శిరీష, సాయి లక్ష్మి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలు.కు నిర్వహణ కమిటీ విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి మాట్లాడుతూ సావిత్రిబాయికి భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా బీసీ బడుగు బలహీన వర్గాల నిరుపేద ఆడపిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నారు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరానికి అవసరమైన ఆర్గానిక్ పాడ్స్ని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం మంచి గా ఉంటేనే విద్యను అభ్యసించగలుగుతారు సావిత్రిబాయి పూలే కల నెరవేరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సేవా దృక్పథం చేసే ఎన్ జి ఓ లకి ఒక ఎమ్మెల్సీ ప్రకటించాలి చీకూరి.లీలావతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కల్పనా దత్త, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మీనం గోపి, చైర్మన్ పరమేశ్వరి, నికిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కడియం అభివృద్ధి పనులు చేపడుతుంటే జీర్ణించుకోలేక పోతున్నారు బి ఆర్ ఎస్ నాయకులు



**జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 04,(తరంగాలు):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలంలో 1000కోట్ల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభించిన స్టేషన్ ఘనపూర్ స్థానిక ఎమ్మెల్యే మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి బి ఆర్ ఎస్ పార్టీ గత 10 సంవత్సల కాలంలో ఇచ్చిన హామీలు డబల్ బెడ్ రూమ్ అని,దళిత బందు అని రైతు రుణమాఫీ అని,దళితులకు మూడు ఎకరల భూమి,దళిత బందు అని నెరవేర్చలేని పనులను. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వచ్చిన సంవత్సర కాల పరిపాలనలో రైతులకు 25 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ. వెయ్యి కోట్లు రూపాయల అభివృద్ధి పనులకై స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గనికి మంజూరు అయినవి జఫార్ఘడ్ మండలంలో ఉప్పుగల్ గ్రామానికి సి సి రోడ్ పనులకై 25లక్షల రూపాయల,మసిరెడ్డి గూడెం గ్రామానికి 12లక్షల రూపాయల అంగన్వాడీ భవనానికి మంజూరు,మసిరెడ్డి గూడెం లో 10లక్షల రూపాయలతో సి సి రోడ్డు పనులకై కేటాయించడం జరిగిందని అన్నరు.అదేవిదంగా ఉప్పుగల్ గ్రామంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలం లో ఉప్పుగల్ గ్రామ పంచాయతీ పనులు పూర్తి కాకపోవటంతో గ్రామపంచాయతీ పనులు పూర్తి చేయటానికై గ్రామానికి 15 లక్షల రూపాయలు కడియం శ్రీహరి కేటాయించడం జరిగిందని అన్నారు, ఉప్పుగల్ గ్రామం లో అంగన్వాడీ కేంద్రనికి 12లక్షలు కేటాయించడం జరిగిందని.ఉప్పుగల్ గ్రామం నుంచి మసిరెడ్డి గూడెం వెళ్ళటానికి ఫార్మషన్ రోడ్ కొరకు 20లక్షల రూపాయలు, ఉప్పుగల్ గ్రామం లో ఉన్నటువంటి గాంధీ, అంబేద్కర్ విగ్రహాలను దాదాపు 10 సంవత్సరాలుగా విగ్రహావిష్కరణ చేయలేని దద్దమ్మలు నేడు అభివృద్ధి పనుల చేయలేదు అనడం సిగ్గు చేటు అని అన్నారు.స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం అభివృద్ధి పనులు చేపడుతుంటే జీర్ణించుకోలేక పోతున్నారు బి ఆర్ ఎస్ నాయకులు.నాడు గ్రామం అభివృద్ధి చేయని నాయకులు నేడు అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక పోతున్న బిఅర్ ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కిసాన్ సెల్ కో అడ్డినేటర్ పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి,మాజీ వైస్ ఎం పి పి కొడారి కనకయ్యా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లెంకలా రాజు, ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు గంగాధరి యాదగిరి, మండల నాయకులు కొడారి సాంబరాజు, న్యాయం జయపాల్ రెడ్డి,వడ్లకొండ మధు,గాదెపాక ఆగయ్య,బత్తిని లక్ష్మినారాయణ, తిప్పరపు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నేతలు



**కేసముద్రం,జనవరి 4, (తరంగాలు)**
కేసముద్రం మండలం బేరువాడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి.మాజీ పిఏసిఎస్ దన్నసరి చైర్మన్ బండారు వెంకన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ బీసీ సెల్ కార్యదర్శి ముదిగిరి చిన్న సాంబయ్య తన అనుచరులతో మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బోడ బాల్య మాజీ వార్డు నెంబర్,బోడ రాజు బీఆర్ఎస్ యువ నాయకులు,బోడ లచ్య మాజీ వార్డు నెంబర్,చిట్టీమల్ల యాకయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,బోడ సురేష్,బోడ వినోద్,వజ్జ రామాంజనేయులు,దారం కుసుమయ్య,బోడ కీమా, తదితరులు పార్టీలో చేరారు.గ్రామ పార్టీ అధ్యక్షులు జూకంటి బాల కొమురయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,అంబటి మహేందర్ రెడ్డి,కదిరె సురేందర్,మాలు,మల్లేష్, రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా జోసెఫ్ సురేష్,కార్యదర్శిగా ఖాతా ఫిలిప్ నియామకం

**కేసముద్రం, జనవరి 4, (తరంగాలు)**
కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా జోసెఫ్ సురేష్,కార్యదర్శిగా ఖాతా ఫిలిప్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నికలు ప్రతి సంవత్సరం జరగగా ఈ సంవత్సరం మండలంలోని పాస్టర్స్ అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు వారు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఏసుప్రభు ఆజ్ఞ మాటలు శిరసావహిస్తూ ప్రజల్లో ప్రేమ,శాంతి,ఐక్యత కొరకు ప్రార్థిస్తామని, అలాగే అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులుగా వల్లందాసు సుధాకర్, సహాయ కార్య దర్శిగా కొండేబోయిన రూబెన్ పాల్, ట్రెజరర్ గా జల్లె ఇజ్రాయిల్, ముఖ్య సలహాదారులు అప్పల పేతురు, పిల్లి కుమారస్వామి, ఈఎస్ ప్రభు జీవన్ మరియు కమిటీ మెంబర్లు పిల్లి సారంగపాణి, బానోతు విక్టర్ పాల్,వలల కాశీనాథ్ ,కాలేపాక మహేందర్, రిపిక పృథ్వీరాజ్, ఎమ్మెస్ రత్నం, బిర్రు జకరయ్య, పౌలు ఈసం పెళ్లి పేతురు వడ్లకొండ కిరణ్,విక్టరీ పాల్,జల్లే జోసెఫ్,రామ్ సింగ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


అధ్యక్షులు జోసెఫ్ సురేష్


కార్యదర్శి ఖాతా ఫిలిప్

## ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికల శంఖారావం మోగింది

-నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఖమ్మం పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం ఎన్నికల శంఖారావం మోగింది.ఖమ్మం పట్టణ సంఘ ఎన్నికల్లో అధ్యక్ష కార్యదర్శులుగా యలమందల జగదీష్, గుండ్లపల్లి శ్రీనివాస్ పోటీచేసేందుకై నామినేషన్ ప్రక్రియలో భాగంగా ఖానాపురం లోని శ్రీ అభయ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం నగర ప్రధాన కూడళ్ల మీదుగా 200 మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు.అనంతరం సరిత క్లిని క్ సెంటర్ లోని నాయి బ్రాహ్మణ కాలనీలో గల కమ్యూనిటీ హాల్ కు చేరుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులుగా పోటీ చేస్తున్న యలమందల జగదీష్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతానని,తమ హక్కుల సాధనలో పోరాడేందుకు ముందు వరుసలో ఉంటానని సంఘాన్ని బలోపేతం చేస్తూ,ప్రతి సమస్యను పరిష్కరించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల రాము, సురభి సైదులు,విజయ్,తుపాకుల కృష్ణ,రాసమల్ల నరసింహారావు, యలమందల కోటయ్య,గుల్లపల్లి నరేష్,అద్దంకి పాపారావు యలమందల శ్రీనివాస్,శ్రీకాదా శ్రీనివాస్,సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## త్రీ టౌన్ లో మట్కా జూదం నిసేదించాలి

-సీపీఐ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** త్రీ టౌన్ ప్రాంతంలో మట్కా జూదం విచ్చలవిడిగా కొనసాగిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ త్రీ టౌన్ సమితి ఆధ్వర్యంలో ఎస్ ఐ రమేష్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ మట్కా జూదం కారణంగా పేద,మధ్యతరగతి కుటుంబాలు అప్పులపాలై ఆత్మ హత్యలు చేసుకొని వీది పాలవుతున్నాయని పోలీస్ యంత్రాంగం మట్కా జూదం పై దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలని శశిధర్ అన్నారు.అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు భూక్యా రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు,కార్మికులు,నిరుద్యోగులు,ఆన్లైన్ జూదాలకు మరియు గంజాయి మత్తు పదార్ధాలకు అలవాటు పడి తమ జీవితాలను అర్ధాంతరంగా కోల్పోతున్నారని, కొంతమంది మట్కా జూదం బుకీలు గా మారి భహిరంగంగా వ్యాపారం చేస్తూ చెడు మార్గాల వైపు ప్రేరేపిస్తున్నారని అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని రవీందర్ అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు జెట్టి కృష్ణయ్య,బొల్లేపల్లి సత్యనారాయణ,త్రీ టౌన్ నాయకులు నామా విజయ్ కుమార్,చిర్రా వెంకన్న, ప్రసాద్,ఉపేందర్,భద్రయ్య లు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఏరా చెల్లమ్మ నీదేనా రా టీ షాప్ ఏం రెడీ చేసావా,టీ చేశావా ఇవ్వు వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను తెలంగాణ రెవెన్యూ ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు.ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి,ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

-రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

-రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

-జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ

-కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం మంత్రి,హైదరాబాద్ నుంచి రోడ్లు,భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ,పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని,పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని,వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని,కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని ,నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ...జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు.ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి,ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని,అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో,కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు.రోడ్లు భవనాల శాఖ,పంచాయతీ రోడ్లు,జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు.జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని,పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ,ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి.హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు,ఆర్ అండ్ బి ఈ.ఈ.తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ.సంపత్ కుమార్, సత్తుపల్లి,మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను నట్టేట ముంచిన రేవంత్ సర్కార్....

-హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం...

-బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు



**నర్సంపేట డిసెంబర్ 4 తరంగాలు:** ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేక అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు అన్నారు. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అధ్యక్షతన పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఆశలకు 18 వేల రూపాయల వేతనం ఇస్తామని మరియు కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ చేస్తామని, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 భృతి ఇస్తామని, మున్సిపల్ కార్మికులకు 21 వేల వేతనం చెల్లిస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి సంవత్సర కాలం గడిచినా ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు పోరుబాట పట్టారని ఇప్పటికే సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు 28 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిరువధిక సమ్మె చేస్తున్నారని గ్రామపంచాయతీ కార్మికులు ఆదివారం నుండి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయబోతున్నారని భవిష్యత్తులో వచ్చే బడ్జెట్ సమావేశాలలో హామీల అమలు అయ్యే విధంగా బడ్జెట్ రూపకల్పన చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ కార్మికులను ఏకం చేసి రంగాల వారీగా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తమ హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేయడానికి హైదరాబాదుకు వెళ్లి శాంతియుతంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి వెళితే లాటి చార్జి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రేవంత్ సర్కారుకు పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఆవేదన తప్ప మిగిలింది ఏమీ లేదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, అంగన్వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లాభారతి, ఆశాల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సంతోష, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రమేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు గుండెబోయిన కొమురయ్య, ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల, అంగన్వాడి రాష్ట్ర నాయకులు రామ తార, విమల, శిరీష, రాధ, యూనియన్ రాష్ట్ర నాయకులు నాయిని వేణు, పెరుమాండ్ల రవి, బి.ఆర్.టి.యు డివిజన్ నాయకులు తరిగొప్పుల రణధీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జింఖానా గ్రౌండ్ లో మహా ధర్నాకు సిద్ధం కావాలి

**-సమగ్ర శిక్షా ఉద్యోగులకు అండగా ఉంటా.!!**
**-పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం జరగాలి**
**-ఖమ్మం సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన దీక్షలో డాక్టర్ కే ఏ పాల్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్లో 20వేల మంది ఉద్యోగులతో మహాధర్న నిర్వహిస్తానని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఖమ్మం కలెక్టరేట్ వద్ద గత 25 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నసమగ్ర శిక్షా ఉద్యోగుల శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చేసిన హామీ నిలుపుకోవాలని,చాలి చాలని వేతనాలతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం వారికి న్యాయం చేయకపోగా గత 25 రోజులుగా దీక్షలు చేస్తున్న కూడా పట్టించుకోకపోవడం అవకాశవాది రాజకీయమని విమర్శించారు. వచ్చే పది రోజుల్లోగా ఉద్యోగులకు న్యాయం చేయాలని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిపక్షంలో తమ్ముడు రేవంత్ రెడ్డికి తను అంటే ఏమిటో చూపిస్తానని హెచ్చరించారు. సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రజాశాంతి పార్టీ అండగా ఉంటుందని,రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధం కావాలని,గ్రూప్ ల వారిగా ఏర్పడి గ్రామంలో ఉన్న ప్రజలను ఐక్యం చేసి ప్రజాశాంతి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని,గెలుపొందిన గ్రామంలో 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తానని భరోసా ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో తలపెట్టే మహా ధర్నా నిర్వహించి తమ తడాకా చూపిస్తామని హెచ్చరించారు.

# మోడీ చేసే మోసాలకు భారతరత్న ఇవ్వాలి

**-లక్ష కోట్ల అప్పు చేస్తున్న రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలి**
**-ఖమ్మం సొంత జిల్లాను అభివృద్ధి చేసుకోలేని ముగ్గురు మంత్రులు ఉన్నారు**
**-వరద బాధితులకు ప్రభుత్వం చేసింది శూన్యం**
**-సీతారామ ప్రాజెక్టు ఊసే లేదు దోచుకోవడం దాచుకోవడమే సర్కార్ పని**
**-విలేకరుల సమావేశంలో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కే ఏ పాల్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** దేశంలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని అభివృద్ధిలో దూసుకుపోతామని ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి దేశ ప్రజలను మోసం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ విమర్శించారు.ఖమ్మంలోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో శనివారం సర్పంచ్ లు,ఎంపీటీసీలు మేధావులతో ఆయన సమావేశం నిర్వహించారు.ప్రజా ప్రతినిధులతో చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కే ఏ పాల్ మాట్లాడుతూ.... దేశ ప్రధానిగా మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయటంలో విఫలం అయ్యారని,నిరుద్యోగం నానాటికి పెరిగిపోతుందని,రైతాంగ సమస్యలు పరిష్కరించలేక,అంబానీ,ఆదాని,బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ ప్రజలను పట్టించుకోవటం మానేశారని దుయ్యబట్టారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.బిజెపి ఆర్ఎస్ఎస్ వంటి శక్తుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పుల మయంగా మారిందని,యాడాదికి లక్షన్నర కోట్ల అప్పు చేస్తుందని,ప్రతినెల పదివేల కోట్లుకు పైగాఅప్పు చేస్తూ ప్రజల నెత్తిన భారం మోపుతున్నారని ఆరోపించారు.తమ్ముడు రేవంత్ రెడ్డి చేసే పాలన రాష్ట్రంలో అస్తవ్యస్తంగా తయారైందని,నిరుద్యోగులకు 15 వేలు కాదు కదా కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల పథకాలు అమలు చేయటంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని,తక్షణమే తన ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం నుంచి ఖమ్మం వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా అభివృద్ధి ఆనవాళ్లు లేవని,అందుకే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లు తమ పదవులకు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాకు తక్షణమే పదివేల కోట్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.10 లక్షలు ఎకరాలకు సాగునీరు అందిస్తామని చెప్పిన ప్రభుత్వం కనీసం సీతారామ ప్రాజెక్టు ఊసే ఎత్తడం లేదని,రైతులకు సాగు నీరు అందించడంలో ఇట్లు రేవంత్ రెడ్డి అటు ఖమ్మం జిల్లా మంత్రులు వైఫల్యం చెందారని దుయ్యబట్టారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేయలేదని, కనీసం బాధితులను పరామర్శ కూడా నామమాత్రంగా ఓదార్చి చేతులు దులుపుకున్నారని,బాధ్యతలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేయడం ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించేందుకు సీఎం తో సహా 10మంది మంత్రులు వచ్చిన తను ఒక్కడినే ఒకవైపు చర్చల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నానని అందుకు మీరు సిద్ధమా? అనే సవాల్ చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకోవటం దాచుకోవడానికే పరిమితమైందని,ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే విధంగా ఉందని,అటువంటి వారికి భవిష్యత్తు ఉండదని అన్నారు.తులం బంగారం,లక్ష రూపాయల సహాయం చేస్తామని చెప్పి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని,వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. 100 రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తా: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలుపొందిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని డాక్టర్ కే ఏ పాల్ అన్నారు.ప్రజాశాంతి పార్టీ ద్వారా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఏకగ్రీవంగా చేసుకునే బాధ్యత తను తీసుకుంటానని,యువతీ యువకులు పెద్ద ఎత్తున తమ పార్టీని ఆదరించాలని వచ్చే ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థులుగా బరిలో ఉండేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గెలిచిన గ్రామాలలో వంద రోజుల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.విద్యా ,వైద్యం,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని,తాగునీరు,రోడ్లు ఇతర మౌలిక సదుపాయాలు వంద రోజుల్లో కల్పించి తీరుతామని సమావేశానికి వచ్చిన సర్పంచులకు భరోసాను ఇచ్చారు.ప్రజాశాంతి పార్టీలో ప్రజలు పెద్ద ఎత్తున చేరాలని కే ఏ.పాల్ పిలుపునిచ్చారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కేసముద్రం, జనవరి 4, ( తరంగాలు)** సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలో రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ హమాలి కార్మికుల నూతన రేట్లు పెంచి జీవోను అమలు చేయకుండా కార్మికులశ్రమనుదోచుకుంటుందన్నారుప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదిగా ఉంటూ ప్రజా పంపిణీ వ్యవస్థల ద్వారా సరుకులను సకాలంలో అందజేయడంలో హమాలీలు కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. హమాలి కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఎగుమతి, దిగుమతి రేట్లు పెరగాల్సి ఉండగా గత రెండు నెలల క్రితం రేట్లు పెంపుదలపై చర్చ జరిపి రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచుతామని హామీ ఇచ్చింది గాని దానికి సంబంధించిన జీవోను, నూతన రేట్లను నేటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అట్టి తీర్పును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. వెంటనే పెంచిన రేట్ల జీవోను అమలు చేయాలని, సివిల్ సప్లై కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, దిగిపోయిన కార్మికులకు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మదత నారాయణ, దాసరి సాయిలు, హమాలి యూనియన్ నాయకులు వద్దే బో యిన లక్ష్మీ నరసయ్య, రాజు, యాకయ్య, శ్రీను, వెంకన్న, రమేష్, గణేష్ , రాజు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులకు నియామక పత్రాలు

**-పత్రాలు అందజేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**
**-ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ బలోపేతానికి కృషి చేయాలని సూచన**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులుగా ఎంపికైన 8 మంది.. ఉమ్మినేని కృష్ణ,షేక్ ఇమామ్ సాహెబ్,యాస వెంకటేశ్వరరావు,పిల్లెల రామ లక్ష్మయ్య,బోదాసు కనకరాజు, అమరావాది సత్య నారాయణ రెడ్డి,బానోత్ రంజిత్ లకు నియామక పత్రాలను ఎంపీ అందజేశారు.నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో శనివారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సభ్యులందరికీ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ.. నల్లగొండ రీజియన్ లో ఖమ్మం,మహబూబాబాద్ జిల్లాల పరిధి ఉంటుందని అన్నారు. కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ.. గ్రామీణ స్థాయిలో బీఎస్ఎన్ఎల్ విస్తరణకు,సంస్థ బలోపేతానికి విశేష కృషి చేయాలని అన్నారు.కేంద్ర కమ్యూనికేషన్స్,ఐటీ స్టాండింగ్ కమిటీలో తాను సభ్యుడిగా ఉన్నానని.. మన రీజియన్ పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ విస్తరణకు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని..అభయామిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా రాంబాబు,కాంగ్రెస్ జిల్లా నాయకులు బెల్లం శ్రీను,కొప్పుల చంద్రశేఖర్,మాజీ ఎంపీపీ గోసు మధు,నాయకులు దొడ్డా నగేష్,స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, ఉత్తేజ్ నాయక్,పార్టీ నాయకులు,అనుబంధ సంఘాల బాధ్యులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు భరోసా అమలులో ఎలాంటి అంక్షలు పెట్టొద్దు

**-మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా అమలులో ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దు. ఇప్పటికె రైతాంగం ఆందోళనలో వున్నారు. కాంగ్రెస్ పార్టీ రోజుకో ప్రకటనలతో రైతులను అయోమయం చేస్తున్నది. గ్రామాల్లో అన్నదాతలు ఆగ్రహంగా వున్నారు. కాంగ్రెస్ నాయకులు ఊళ్లకు పోతే తరిమికొడతారు. రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటం చేస్తాం. అందరికి రైతు భరోసా అమలు చేయకపోతే ఊరుకునేది లేదని అంటున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈమె వెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# చంద్రయ్య భౌతిక దేహానికి నివాళులర్పించిన...

**-పంతిని గ్రామపార్టీ అధ్యక్షుడు మదురి మల్లేశం**



**ఐనవోలు,04జనవరి, తరంగాలు :**
మృతుడి భౌతిక దేహానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి పంతిని గ్రామపార్టీ అధ్యక్షుడు మదురి మల్లేశం నివాళులర్పించారు.ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన మరుపట్ల చంద్రయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్ ఆదేశాల మేరకు పంతిని గ్రామపార్టీ అధ్యక్షుడు మదురి మల్లేశం, చంద్రయ్య భౌతిక దేహాన్ని సందర్శించి,పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం భాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సమ్మెట రాజు,బరిగేల స్వామి,బండి రమేష్,తాళ్లపెల్లి కుమారస్వామి,గద్దల సుధాకర్,నస్కూరి ఏల్లకుమార్,ముంజ బాబు, గద్దల బాబు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి

**అభినందించిన టీజేయూ జిల్లా మండల కమిటీ**

**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు కుమారుడు గడ్డం సోను కూరేళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు . సోషల్ ఫోరమ్ వారు నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న గడ్డం సోనుకి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా , టీజేయూ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్ , టీజేయూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీజేయూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీజేయూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీజేయూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీజేయూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా మొహమ్మద్ షానూర్ బాబా మాట్లాడుతూ సరస్వతి పుత్రుడు , ఒక జర్నలిస్ట్ కుమారుడు సోను ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కార్పోరేట్ పాఠశాలకి ఏమాత్రం తీసిపోని విదంగా చదువుతూ నేడు జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో తన సత్తా చాటి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకొని చదువు చెబుతున్న గురువులకు , కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చిన సోను ని చూస్తుంటే సంతోషంగా ఉందని అన్నారు . నా కుమారుణ్ణి అభినందించి ఆశీర్వదించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాకి , టీజేయూ నాయకులకు పేరు పేరునా గడ్డం నాగరాజు ధన్యవాదాలు తెలిపారు .

# సోషల్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా ద్వితీయ బహుమతి



**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల పరిధిలోని తుక్కాపురం గ్రామా విద్యార్థి అయిన గడ్డం సోను కూరెళ్ళ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న క్రమంలోజిల్లా స్థాయిలో సోషల్ ఫోరమ్ వారు నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ లో విద్యార్థి సోనుకు డీఈవో చేతులమీదుగా ద్వితీయ బహుమతి అందుకున్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం దామోదర్,సోషల్ ఉపాధ్యాయులు సైదాచారి, ఉపాధ్యాయుల బృందం,విద్యార్థి తల్లిదండ్రులు సునీత నాగరాజు, విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# కేరళ హెల్త్ పాలసీ అమలు పరచాలి

**-నున్నా నాగేశ్వరరావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ రాష్ట్రంలో కేరళ హెల్త్ పాలసీ తీసుకొని రావడం ద్వారా పేద,మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు.గత ఎనిమిది సంవత్సరాలుగా బోడిపూడి విజ్ఞాన కేంద్రం,సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నడుస్తున్న నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు శనివారం మంచికంటి ఫంక్షన్ హాల్ జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సందర్భంలో అయినా లేదా మరే వేరే కొత్త వైరస్ రోగాలు వచ్చినా వాటిని సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో గత పది సంవత్సరాలుగా కేరళ ముఖ్యమంత్రి విజయన్ లెఫ్ట్ ప్రభుత్వం ముందు వుంది అని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ హెల్త్ కేంద్రం వుంటుంది అని,జనరల్ డాక్టర్ తో ఉచితంగా టెస్ట్ లు కూడా గ్రామ పంచాయతీ హెల్త్ కేంద్రంలో వుంటాయని తద్వారా పేదలకు కార్పోరేట్ ఆస్పత్రులకు వెళ్ళాల్సిన అవసరం లేదు అని తెలిపారు. ముఖ్యమైన నగరాల్లో ఆధునిక వైద్యం కూడా ఉచితంగా అక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని,ప్రధానంగా వైద్యుల కొరత,మందుల కొరత అక్కడ లేకుండా హెల్త్ రంగానికి తగిన నిధులు కేటాయించారు అని పేర్కొన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులు భర్తీ చేసి ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.ప్రయివేటు ఆసుపత్రి ఆధిక బిల్లులపై కూడా ప్రభుత్వం దృష్టి సారించి వైద్యం అనేది ప్రజలకు అందరికీ ఒక హక్కుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బిపి,షుగర్,ఫిట్స్ తదితర అనారోగ్య సమస్యలకు డాక్టర్ లు పరిక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు.మెడికల్ క్యాంపులో బిపి షుగర్ వచ్చినప్పుడు వచ్చే హెల్త్ సమస్యలపై ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ ఫిజియోథెరపీ సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ డాక్టర్ రావళ్ళ రంజిత్,డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు,డాక్టర్ రేష్మా దుర్గా,డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి రాజేష్,పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్,నాయకులు వై శ్రీనివాసరావు,పి ఝాన్సీ, పారుపల్లి అరుణ,ఎం.సుబ్బారావు ,ఎస్ కె.అఫ్జల్, వాసిరెడ్డి వీరభద్రం, బోడపట్ల సుదర్శన్,నర్రా రమేష్,శివనారాయణ,కళ్యాణం నాగేశ్వరరావు,పి కృష్ణ రావు,పి వాసు, స్వామి,జె వెంకన్న బాబు,సి హెచ్.భద్రం, పి.నాగేశ్వరరావు,పి.గుమ్మడి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా ఇళ్లకు ముగ్గు పోసిన ఎమ్మెల్యే మురళి నాయక్






**-ఇందిరమ్మ అంటేనే ఒక దైర్యం,కాంగ్రెస్ అంటేనే ఒక భరోసా**

**-ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**

**కేసముద్రం,జనవరి 4, (తరంగాలు)**
కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇండ్లు గుర్తుకొస్తాయని,ఆ ప్రక్రియను ఇప్పటి ప్రజా ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని డాక్టర్ మురళి నాయక్ అన్నారు.కేసముద్రం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో ఇందిరమ్మ నమూనా ఇల్లు కోసం ముగ్గు పోసే భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికలలో భాగంగా నిరుపేదల పక్క ఇల్లు మరియు ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామన్న మాట ప్రకారం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసి అభ్యర్థులను ఎంపిక చేసి దశలవారీగా మొదట ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.బీసీలకు 5 లక్షలు మరియు ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.మహిళల అభివృద్ధి కోసం 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు వంటి మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి వారిని కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి గొప్ప ఆశయంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు.దశలవారీకా ఒకరి తరువాత ఒకరికి నిరుపేదలందరికీ ఇల్లు ఇచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,ఎంపిడిఓ క్రాంతి కుమారి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్,నారాయణ రెడ్డి,సిహెచ్ యాదగిరి,కాకి విజయ,మాజీ ఉప సర్పంచ్ వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, గొల్లపెల్లి మహేందర్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, పోలేపల్లి వెంకట్ రెడ్డి,నూకల వెంకటేశ్వర్లు,నరేటీ కొమరయ్య, యాకూబ్, రాము, రమేష్,సట్ల శ్రీనివాస్, రాంబాబు,పందుల సారయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంబోడు లిఫ్ట్ చైర్మన్ కు సన్మానం



**మఠంపల్లి, జనవరి4, తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంపోడు లిఫ్ట్ ఇరిగేషన్ నూతన చైర్మన్ గా రమావతు నాగు నాయక్ ను ఎన్నుకున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది . ఈ ఎన్నిక సందర్భంగా మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లై మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు . మఠంపల్లి మండల పరిధిలో వెనుకబడిన తండాలలో భాగంగా రామచంద్రపురం తండా, గుర్రంపోడు తండా, భోజ్యా తండా, భీమ్లా తండా, కృష్ణ తండా,తుమ్మల తండా, మంచ్యతండా రైతులకు ఈ లిఫ్ట్ ఉపయోగ పడుతుందాన్నారు.ఈ కార్యక్రమంలో, మఠంపల్లి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మాలోతు బుజ్జి భీముడు నాయక్, మాజీ ఎంపీటీసీ రమావత్ బోడ్క నాయక్, మాజీ సర్పంచ్ రాయసల్ నాయక్, సీనియర్ నాయకులు ఇస్లావత్ చెన్నానాయక్, తులసి రామ్ నాయక్, నాగేశ్వరరావు నాయక్,మాఖం నరసింహారావు, యాంకు నాయక్, కోటేశ్వరరావు నాయక్, మోహన్ నాయక్, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# ఆరు చుక్కలతో అంధుల కోసం ప్రత్యేక లిపి

**-అంధులకి బ్రెయిల్ లిపి వెలుగు రేఖ**
**-లూయిస్ బ్రెయిల్ 216 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న**
**-జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు**



**సూర్యాపేటజిల్లా ప్రతినిధి, జనవరి4,తరంగాలు**
ఆరు చుక్కలతో అందుల కోసం ప్రత్యేక లిపిని కనిపెట్టి అందుల జీవితాల్లలో వెలుగులు నింపిన మహానుభావుడు లూయిస్ బ్రెయిల్ అని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో లూయిస్ బ్రెయిల్ 216 వ జన్మదిన వేడుకల లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పాల్గొని జ్యోతి ప్రజ్వలాన చేసి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చీకట్లో లాంతరు లేకుండా మనం నడవాలంటే భయం భయం గా ఒక్కోక్క అడుగు వేస్తూ నడుస్తాం కానీ అంధులు నిత్యం చీకటి తోనే గడుపుతారని అలాంటి వారి ఆశలను, ఆశయాలను తీర్చుటకు ప్రపంచాన్ని జయించుటకు ఒక్క లిపి ఉండాలని తపించి బ్రెయిల్ లిపిని కనిపెట్టిన మహనీయుడు లూయిస్ బ్రెయిల్ అని తెలిపారు.ఆరు చుక్కలతోనే ప్రపంచం లోని అన్ని భాషలు నేర్చుకునేవిధంగా బ్రెయిల్ లిపిని తీర్చిదిద్దటం లూయిస్ బ్రెయిల్ కి మాత్రమే సాధ్యం అయిందని అన్నారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అంధుల కోసం బ్రెయిల్ లిపి లో ఈ వి యం ద్వారా ఓటు వేసే హక్కు కల్పించి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించటం జరిగిందని తెలిపారు. దురదృష్టవశాత్తు పుట్టుకతోగానీ, అనుకోని సంఘటనల వల్ల అంధత్వం రావటం చాలా బాధాకరమని అంధత్వం ఉందని మనో ధైర్యాన్ని కోల్పోకుండా సమాజం లో తక్కువ అనే భావన లేకుండా ధైర్యంగా ఉంటూ పది మందికి ఉపాధి కల్పించే స్థాయి కి ఎదగాలని ఆకాక్షించారు. అంధత్వం ఉన్నప్పటికీ పలువురు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించటం అలాగే వివిధ రంగాలలో ఉన్నత స్థాయి కి ఎదగటం చాలా అభినందనీయమని తెలిపారు.అంధత్వం లోపం కాదని ఉత్తమ ప్రతిభ చూపెట్టిన పలువురు ఉద్యోగులను జిల్లా అదనపు కలెక్టర్ సన్మానించారు.కుడకుడ యం పి పి ఎస్ కి చెందిన ఉపాధ్యాయుడు రవీందర్ మాట్లాడుతూ అంధులు విలువలతో ఒక్కరి మీద ఆధారపడకుండ స్వతంత్రంగా బ్రతకాలని అప్పుడు సమాజం మానవతా దృక్పధం తో సహాయం చేస్తారని తెలిపారు.జిల్లా బ్లైండ్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలాపురం యం పి పి ఎస్ స్కూల్ టీచర్ సోమయ్య మాట్లాడుతూ పట్టుదల తో ఏదైన సాధించవచ్చని, పెన్ పహాడ్ ఉన్నత పాఠశాల జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య అంధుల గొప్పతనం గురించి పాట పాడి ఉత్సాహ పరిచారు.ఇమంపేట మోడల్ స్కూల్ గణితం మాస్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ అంధులు అన్ని అవకాశలు ఉపయోగించు కుంటూనారని ప్రస్తుతం సాఫ్ట్ వేర్ జాబ్ లలో కూడా రాణిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా ఎస్ సి సంక్షేమ అధికారి లత, మెప్మా పి డి రేణుక , జిల్లా శిశు, మహిళా,వికలాంగుల సంక్షేమ శాఖ ఉద్యోగులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

**-ఇరిగేషన్, జాతీయ రహదారు లకోసం సేకరించిన భూములను ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలి**
**-ప్రజావాణి లో సమర్పించిన భూ సమస్యల ఆర్జిలను వెంటనే పరిష్కరించాలి**
**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కానీ ఇండ్లకు లబ్ధిదారులను గుర్తించాలి**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**




**సూర్యాపేట జిల్లా బ్యూరో, జనవరి 4, తరంగాలు**
ప్రభుత్వ భూములను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని ఆర్డివో లతో, తహసీల్దార్ లతో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్ లో ప్రభుత్వ అవసరాల కొరకు ప్రభుత్వ భూములతో అవసరాలు ఉంటాయి కాబట్టి ప్రభుత్వ భూమి ఒక్క ఇంచు కూడా కబ్జా కాకుండా చూడాలని ఇరిగేషన్, జాతీయ రహదారుల కోసం సేకరించిన భూసేకరణ వివరాలను ఆన్ లైన్ లో అప్డేట్ చేయాలని ఆదేశించారు.భూ సమస్యల కోసం ప్రజావాణిలో పెట్టిన దరఖాస్తు లను,రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే వారి సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.రెవిన్యూ రికార్డులు జాగ్రత్తగా నిర్వహించాలని మండలాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.నూతనంగా జిల్లాలో రెవిన్యూ శాఖలో 47మందికి గ్రూప్ 4 ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందని వారికి తహసీల్దార్ లు రెవిన్యూ శాఖ పై అలాగే సమస్యలతో వచ్చే ప్రజలతో ఎలా ప్రవర్తించాలి లాంటి ప్రాధమిక అవగాహన కల్పించాలని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లులు పంపిణి కానీ వాటిని పరిశీలించి లబ్ధిదారులను గుర్తించి పంపిణికి సిద్ధం చేయాలని సూచించారు.డబుల్ బెడ్ రూమ్ లూ పొందిన లబ్ధిదారులు మాత్రమే నివసించాలని వాటిని రెంట్ కి ఇవ్వరాదని అన్నారు. ఇండ్లు లేని వారికే ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులు అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించాలని ఏమైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు.మీ సేవ కేంద్రాలలో ఎక్కువ ధరలు తీసుకోకుండా తహసీల్దార్ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు.గ్రామాలలో నిర్మించే సి సి రోడ్ల కొరకు తమ తమ పరిధిలో గల ఇసుకను కేటాయించాలని అధికారులకు సూచించారు. సోమవారం ఓటర్ జాబితా చివరి పబ్లికేషన్ చేయాలని అధికారులకి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో లు సూర్యనారాయణ, వేణు మాధవ్, శ్రీనివాసులు, ఎ డి ఎస్ యల్ ఆర్ శ్రీనివాసరెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపరీటిడెంట్లు సాయి గౌడ్,పద్మారావు,SI శ్రీలత,శ్రీనివాస రాజు తహసీల్దార్ లు,డి టి లు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెనూ చార్జీలు పెంచకుండా పోషకాహారం ఎలా?

**-నిమ్మాటురి రామకృష్ణ ..**




**పాలేరు ఆర్సీ.04జనవరి(తరంగాలు).**
పాలేరు నియోజకవర్గం కూసుమంచి. మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ.. శనివారం ఏఐటియుసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా కూసుమంచి ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి కి అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, ఏ ఐ టి యు సి ఖమ్మం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ మాట్లాడుతూ.. కార్మికులు పిల్లలకు అన్నం వండి వడ్డించడమే కాక వారు కిరాణా షాపుల వద్ద అప్పులు తీసుకువచ్చి వడ్డించడం జరుగుతుందని, బిల్లులు మాత్రం అరకొరగా వస్తున్నాయని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన కోడిగుడ్ల బిల్లులను 9, 10తరగతుల బిల్లులను అల్పాహార బిల్లులను. రాగి జావా తయారు చేసినందుకు గ్యాస్ బిల్లలు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని ,ఎప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల రావాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచకుండా పోషక ఆహారం ఎలా పెట్టాలని, మెనూ ఛార్జీలను ప్రతి విద్యార్థికి 30 రూపాయలకు పెంచాలని, కోడి గుడ్లను ప్రభుత్వమే ఇవ్వాలని, వంటగ్యాస్, వంట పాత్రలు ప్రభుత్వమే ప్రభుత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 10 లక్షలు ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఈ ఎస్ఐ, పిఎఫ్ పెన్షన్ తదితర సమస్యలను పరిష్కరించాలని, సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణకుమారి, నందిని, లక్ష్మి, సునీత, శాంతమ్మ, నిర్మల, సుగుణ, పార్వతి, మల్లమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్ కి శుభాకాంక్షలు తెల్పిన బిక్షమయ్య గౌడ్



**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :**
కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని శనివారం రోజు మాజీ మంత్రి గుంతకుంట జగదీశ్వర్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు





**సూర్యాపేటజిల్లా బ్యూరో, జనవరి4,తరంగాలు**
తెలంగాణ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్ , గొంగడి సునీత మహేందర్ రెడ్డి , ఆర్.రవీంద్ర కుమార్ , కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , ఎన్.భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , చిరుమర్తి లింగయ్య గారు, బొల్లం మల్లయ్య యాదవ్ , మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ జెడ్పి చైర్మన్లు బండా నరేందర్ రెడ్డి , ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి , రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి , గుజ్జ యుగంధర్ రావు , చింతల వెంకటేశ్వర్ రెడ్డి , నేవూరి ధర్మేందర్ రెడ్డి , పల్లె ప్రవీణ్ రెడ్డి , వలమల కృష్ణ , నూకల యుగంధర్ రెడ్డి తదితరులు.

# ఘనంగా కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు

**-అంబరాన్ని అంటిన వెంకటన్న జన్మదిన సంబరాలు**
**-శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,నాయకులు**



**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఉదయం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి పాదాల వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మల్లాపురంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు కర్రె వెంకటయ్యని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# టీఎస్ యుటిఎఫ్ డైరీ మరియు కాలామానిని ఆవిష్కరణ



**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :**
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్ ) డైరీ , కాలమానిని ఆవిష్కరణ ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలో మండల విద్యాధికారి కె మహాదేవరెడ్డి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో టిఎస్ యూటిప్ ముందు వుందని జిల్లా కార్యదర్శి కొనతం శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు అరూరు ఎల్లయ్య , దొడ్డి రవి , మండల ఉపాధ్యక్షులు వెలిమినేటి సోమయ్య , కోశాధికారి గడ్డమీది శ్రీను , సీనియర్ నాయకులు మిర్యాల దామోదర్ , కట్టా రమేష్ , దడిపెల్లి వెంకన్న , సంధ్యా రాణి, అశ్విని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# రేపు యాదగిరిగుట్టలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**ఆలేరు ఆర్సీ, జనవరి 04(తరంగాలు) :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నేడు(తేదీ :05 -01-2025 ఆదివారం రోజు) ఉదయం 9:00 గంటలకు యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మీ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. కావున మీరు లబ్ధిదారులకు సమచారం అందజేసి వారి గుర్తింపు కార్డుతో ఈ కార్యక్రమంలో మీరు పాల్గొనాలని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# వివాహం కావడం లేదని యువతి ఆత్మహత్య



**నల్లబెల్లి,జనవరి4, తరంగాలు:**
మండలంలోని రుద్రగూడెం గ్రామ శివారు పెద్ద తండా కు చెందిన అజ్మీర వసంత. వయస్సు(32) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంది ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తుండగా ఏ సంబంధం కూడా కుదరకపోవడంతో , తనకంటే చిన్నవారైనా చెల్లెలు ఇద్దరికీ పెళ్లి అయిందని,తనకు ఇంకా పెళ్లి కావడం లేదని , మనస్థాపం చెంది శుక్రవారం రోజున సాయంత్రం ఐదు గంటల సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి నురుగులు కక్కుతుండగా , గమనించిన కుటుంబ సభ్యులు , చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయిందనీ,తన అన్న అయిన అజ్మీర రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి.గోవర్ధన్ తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం



**పాలేరు ఆర్సీ .04జనవరి(తరంగాలు)**
ముఖ్యమంత్రి సహాయనిధి. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి వరం లాంటిదని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి, నేలకొండపల్లి,బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకంలో వివిధ రకాల రోగాలను, అదనంగా చేర్చి నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కూసుమంచి మండల నాయకులు కొమరవెల్లి ఆలింగ లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భారీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్ రావు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, బెల్లంకొండ వెంకన్న,బారి వీరభద్రం, చాట్ల పరశురాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద మానవహారంతో నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు





**సూర్యాపేటజిల్లాబ్యూరో, జనవరి4,తరంగాలు**
విద్యాశాఖ లోని సమగ్ర శిక్ష విభాగం నందు విధులు నిర్వహిస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండు వద్ద శనివారం మానవహారము నిర్మించి ర్యాలీగా నిరసన తెలిపారు. సూర్యాపేట ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి జిల్లా అధ్యక్షులు రాంపంగు వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు విద్యాశాఖ లో చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, తమ కుటుంబాల పోషణ కష్టంగా మారిందని అన్నారు. కెజివిబి లలో, ప్రభుత్వ పాఠశాలల యందు తాము భోధన, భోధనేతర విభాగాలలో పనిచేస్తున్నామని చెప్పారు. అనేక సంవత్సరాల నుండి తాము అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నా మని, వెంటనే తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా రెగ్యులర్ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామిని అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, ఉపాధ్యక్షులు రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ కె సయ్యద్, ఎస్ వొ లు శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కాంపాడి శ్రీనివాస్, కవితా, షిరీన్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. సుదర్శన్ , ఫయాజ్,నవీన్, తేజస్వి, సునీతరాణి

# పలు గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం..

**-సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన .**
**-తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి .**



**పాలేరు ఆర్సీ .04 జనవరి (తరంగాలు)**
పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి. మండలంలోని అన్ని గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.లోక్యాతండా గ్రామంలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కోక్యాతండాలో రూ. 15లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. లింగారాంతండాలో రూ. 20లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు... ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ,సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారి పేర్కొన్నారు. గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగితిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని వారన్నారు. అనంతరం ధర్మ తండా శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి మాలదారులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామసహాయం వెంకటరెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కొమరవెల్లి ఆలింగ లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భారీ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్ రావు, కంచర్ల జీవన్ రెడ్డి, మాదాసు ఉపేందర్ రావు, బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, కొండా మహిపాల్, బెల్లంకొండ వెంకన్న,బారి వీరభద్రం, చాట్ల పరశురాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**నల్లబెల్లి,జనవరి 4,తరంగాలు:**
తాగుడుకు బానిసై అనారోగ్యంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన నల్లబెల్లి మండలం బోల్లోని పల్లె గ్రామంలో చోటు చేసుకుంది. నల్లబెల్లి ఎస్ఐ, వి. గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం. బోల్లోని పల్లె గ్రామానికి చెందిన రాగుల రమేష్,తండ్రి రాజయ్య, వయసు 27 సంవత్సరాలు కులం రజక వృత్తి లారీ డ్రైవర్ అనే అతడు త్రాగుడుకు బానిసై గత కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై అతని శరీరంలోని అంతర్గత అవయవాలు కాలేయం ఊపిరితిత్తులు కిడ్నీలు చెడిపోయి ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయినాడు అతని తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వి. గోవర్ధన్ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు...

**-దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డ్ కౌన్సిలర్ కోర్ర శంకర్ నాయక్ వారి ఆధ్వర్యంలో వేడుకలు..**



**దుండిగల్ 4,తరంగాలు:**
నర్సాపూర్ లోని సహకార శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శనివారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పుట్టిన రోజు సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ 27వ వార్డు కౌన్సిలర్ కోర్ర శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు మరియు హోమమ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తనయుడు దీపక్ రావు తో నిత్య అన్నదానం కొరకు బియ్యం, పప్పు మరియు తదితర సరుకులను ఆలయ కమిటీ సభ్యులకు అందచేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, గాలి అనిల్ కుమార్, మరియు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## మైక్రో ఎస్‌యూవీల్లో రారాజు టాటా పంచ్. ఇవీ డిటెయిల్స్..!




సాధారణంగా కార్ల తయారీలో, విక్రయంలోనూ మొదటి స్థానంలో నిలుస్తుంది మారుతి సుజుకి. చాలా కాలంగా అన్ని సెగ్మెంట్ల కార్ల విక్రయంలోనూ మారుతి సుజకి టాప్. 2024లో మాత్రం టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్ అత్యధిక కార్లు విక్రయించిన రికార్డు నెలకొల్పింది. 2024లో కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి వ్యాగన్‌ఆర్ మారుతి సుజుకి ఎర్టిగా మారుతి సుజుకి బ్రెజా ( హ్యుండాయ్ క్రెటా కార్ల కంటే టాప్‌లో నిలిచింది మైక్రో ఎస్‌యూవీ కారు టాటా పంచ్ . టాటా పంచ్ ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ), ఎలక్ట్రిక్ వర్షన్ కార్లతో కలిపి 2023లో 1,50,182 కార్లు విక్రయిస్తే, 2024లో 34.52 శాతం వృద్ధితో 2,02,031 యూనిట్లు విక్రయించింది.టాటా పంచ్ తొలుత 2021 అక్టోబర్ నెలలో మార్కెట్లో ఆవిష్కరించారు. 2024 జనవరిలో టాటా పంచ్.ఈవీ కారు మార్కెట్లోకి రావడంతో టాటా పంచ్ బ్రాండ్‌గా తనదైన ముద్ర వేసుకున్నది. టాటా పంచ్ పెట్రోల్, సీఎన్జీ, ఎలక్ట్రిక్ అవతార్లలో లభిస్తుండటం వల్లే ఈ కారు ఎక్కువగా అమ్ముడవుతున్నది. సేఫ్టీ ఫీచర్లతో వస్తున్న టాటాపంచ్ కారుకు భారత్ ఎన్-క్యాప్, గ్లోబల్ ఎన్-క్యాప్ వద్ద 5-స్టార్ రేటింగ్ లభిస్తుంది. దీంతోపాటు అతి తక్కువ ధరకే లభించడం కూడా అత్యధికంగా పంచ్ కార్లు అమ్ముడు కావడానికి కారణం. టాటా పంచ్ ఐసీఈ కారు 1.2 లీటర్ల రెవట్రోన్ పెట్రోల్ ఇంజిన్ (గరిష్టంగా 88పీఎస్ విద్యుత్, 115 ఎన్ఎం టార్క్) విత్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ అండ్ 5-స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ ఆప్షన్ (73 పీఎస్ విద్యుత్, 103 ఎన్ఎం టార్క్) విత్ 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంది. టాటా పంచ్ సీఎన్జీ వేరియంట్ ట్విన్ సీఎన్జీ ట్యాంకులు కలిగి ఉంటుంది.

# పెరిగిన బంగారం, వెండి ధరలు.. ఎంతకు చేరాయంటే..

కొత్త సంవత్సరం మొదలైనప్పటి నుంచి బంగారం వెండి ధరలు నిరంతరంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే వీటి ధరలు వరుసగా నాలుగో రోజు కూడా పెరిగాయి. (డిసెంబర్ 4న) శనివారం ఉదయం 6.30 గంటల నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79,360గా ఉంది. మరోవైపు 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 72,760కు చేరుకుంది. ఇక వెండి ధరల గురించి మాట్లాడితే వెండి ధరల్లో స్వల్ప మార్పు జరిగింది. కిలో వెండి ధర 92,600 రూపాయలు. అయితే రానున్న రోజుల్లో బంగారం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



### దేశంలోని ప్రధాన నగరాల్లో 22 క్యారెట్ గోల్డ్ రేట్, 24 క్యారెట్ గోల్డ్ రేట్ (రూపాయల్లో)

-చెన్నైలో రూ. 72,610 రూ. 79,210
-ముంబైలో రూ. 72,610 రూ. 79,210
-ఢిల్లీలో రూ. 72,760 రూ. 79,360
-కోల్‌కతాలో రూ. 72,610 రూ. 79,210
-బెంగళూరులో రూ. 72,610 రూ. 79,210
-హైదరాబాద్‌లో రూ. 72,610 రూ. 79,210
-విజయవాడలో రూ. 72,610 రూ. 79,210
-కేరళలో రూ. 72,610 రూ. 79,210
-పూణేలో రూ. 72,610 రూ. 79,210
-వడోదరలో రూ. 72,610 రూ. 79,210

### హాల్‌మార్క్ ఉన్నవి కొంటున్నారా లేదా

బంగారాన్ని కొనుగోలు చేసేటప్పుడు, ప్రజలు దాని నాణ్యతను గుర్తుంచుకోవాలి. కస్టమర్లు హాల్‌మార్క్ గుర్తును చూసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలి. హాల్‌మార్క్ అనేది బంగారంపై ప్రభుత్వ హామీ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌ని నిర్ణయిస్తుంది.

### బంగారం స్వచ్ఛత తెలుసుకోవడం ఎలా?

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్కులు ఇస్తారు. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999, 23 క్యారెట్‌లపై 958, 22 క్యారెట్‌పై 916, 21 క్యారెట్‌పై 875, 18 క్యారెట్‌పై 750 అని రాసి ఉంటుంది. ఎక్కువగా బంగారాన్ని 22 క్యారెట్లలో విక్రయిస్తుండగా, కొందరు 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తున్నారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారంలో 9% రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను కలపడం ద్వారా ఆభరణాలను తయారు చేస్తారు.

# స్కూటర్లు, బైక్‌ల విక్రయంలో 32 శాతం గ్రోత్.. డిసెంబర్‌లో ఎన్ని విక్రయించారంటే..?!

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) 2024లో మోటారు సైకిళ్లు, స్కూటర్ల విక్రయంలో గణనీయ వృద్ధిరేటు నమోదు చేసింది. 2023తో పోలిస్తే, 2024లో 32 శాతం వృద్ధితో 58,01,498 యూనిట్లు విక్రయించింది. వాటిలో 52,92,976 యూనిట్లు దేశీయంగా విక్రయిస్తే, 5,08,522 యూనిట్లు విదేశాలకు ఎగుమతి చేసినట్లు హెచ్ఎంఎస్ఐ తెలిపింది. గత నెలలో 3,08,083 యూనిట్లు విక్రయిస్తే, వాటిలో దేశీయంగా 2,70,919 యూనిట్లు అమ్ముడయ్యాయి. విదేశాలకు 37,164 మోటారు సైకిళ్లు, స్కూటర్లు ఎగుమతి చేసినట్లు పేర్కొంది.




# సిడ్నీలో చరిత్ర సృష్టించిన బుమ్రా..

### -ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బుమ్రా

టీం ఇండియా వెటరన్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఆస్ట్రేలియాలో నిరంతరం విధ్వంసం సృష్టిస్తున్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టిన బుమ్రా మరో రికార్డు సృష్టించాడు. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఈ విషయంలో మాజీ స్పిన్నర్ బిషన్ సింగ్ బేడీని ఓడించాడు. సిడ్నీ టెస్టులో మార్నస్ లాబుస్‌చాగ్నేను ఔట్ చేసిన వెంటనే బుమ్రా పేరిట ఈ పెద్ద ఘనత నమోదైంది. ఆస్ట్రేలియాలో ఏ టెస్టు సిరీస్‌లోనైనా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా 32 వికెట్లు పడగొట్టాడు. 32వ వికెట్‌గా మార్నస్ లాబుస్చాగ్నే అతడికి బలి అయ్యాడు. లాబుషాగ్నే వికెట్ తీసిన వెంటనే బుమ్రా చరిత్ర సృష్టించాడు. అంతకుముందు, సిడ్నీ టెస్టు తొలి రోజు ఉస్మాన్ ఖవాజా వికెట్‌ను బుమ్రా తీయగా, అతను బిషన్ సింగ్ బేడీ రికార్డును సమం చేశాడు. బుమ్రా




కంటే ముందు ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన రికార్డు దివంగత స్పిన్నర్ బిషన్ సింగ్ బేడీ పేరిట ఉంది. అతను 1977-78 ఆస్ట్రేలియా పర్యటనలో మొత్తం సిరీస్‌లో 31 వికెట్లు తీశాడు. సిడ్నీ వేదికగా జరుగుతున్న సిరీస్‌లోని చివరి టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా ఈ రికార్డును బద్దలు కొట్టాడు. టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇప్పటి వరకు 4 టెస్టులాడి 30 వికెట్లు పడగొట్టాడు. ఇప్పుడు ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఈ మైలురాయిని అందుకోవడానికి బుమ్రా కేవలం 5 వికెట్ల దూరంలో ఉన్నాడు. జనవరి 3 నుంచి సిడ్నీ వేదికగా జరిగే టెస్టు మ్యాచ్‌లో 6 వికెట్లు తీస్తే లెగ్ స్పిన్నర్ బీఎస్ చంద్రశేఖర్ 52 ఏళ్ల రికార్డును బ్రేక్ చేస్తాడు. 1972-73లో ఇంగ్లండ్ పర్యటనలో 35 వికెట్లు తీశాడు. ఈ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం నుంచి జస్ప్రీత్ బుమ్రా ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టాడు. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీశాడు. కాగా రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీశాడు. ఆ తర్వాత అడిలైడ్ టెస్టులో బుమ్రా నాలుగు వికెట్లు పడగొట్టాడు. బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్‌లో బుమ్రా 9 వికెట్లు పడగొట్టాడు.మెల్‌బోర్న్‌లో జరిగిన నాలుగో టెస్టులో కూడా బౌలర్ 9 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పుడు సిడ్నీ టెస్టులో బుమ్రా మరో 2 వికెట్లు సాధించి చరిత్ర సృష్టించాడు. ఈ టూర్‌లో బుమ్రా తన 200 టెస్టు వికెట్లు కూడా పూర్తి చేసుకున్నాడు. ఇప్పుడు 45 టెస్టుల్లో మొత్తం 205 వికెట్లు తీశాడు.

# తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు..

### -చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్

టీమిండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ 4 బౌండరీలు బాది 16 పరుగులు పిండుకున్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో భారత బ్యాటర్ చేసిన అత్యధిక పరుగులు ఇవే. ఈ క్రమంలోనే అతను వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్




శర్మల రికార్డ్‌ను అధిగమించాడు. 2005లో కోల్‌కతా టెస్ట్‌లో సెహ్వాగ్ తొలి ఓవర్‌లో 13 పరుగులు చేశాడు. 2023లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కమిన్స్ వేసిన తొలి ఓవర్‌లో రోహిత్ 13 పరుగులే చేసి సెహ్వాగ్ రికార్డ్ సమం చేశాడు. తాజా మ్యాచ్‌లో యశస్వి ఈ ఇద్దర్నీ అధిగమించాడు. స్టార్క్ వేసిన తొలి బంతిని డాట్ చేసిన యశస్వి జైస్వాల్.. షార్ట్ పిచ్‌గా వచ్చిన రెండో బంతిని స్లిప్ కార్డన్ మీదుగా బౌండరీ తరలించాడు. మూడో బంతిని కూడా స్టార్క్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ బౌండరీ కొట్టాడు. నాలుగో బంతిని లేట్ కట్‌తో బౌండరీగా తరలించాడు. హ్యాట్రిక్ బౌండరీల తర్వాత డాట్ బాల్ ఆడిన యశస్వి.. చివరి బంతిని కూడా బౌండరీ కొట్టి 16 పరుగులు పిండుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. యితే ఈ జోరును యశస్వి జైస్వాల్(22) ఎక్కువ సేపు కొనసాగించలేకపోయాడు. స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి

# స్పోర్ట్స్

## మరో విజయంపై కన్నేసిన సౌతాఫ్రికా

### -టెంబా బవుమా, ర్యాన్ సూపర్ బ్యాటింగ్
### -పాకిస్థాన్‌తో సౌతాఫ్రికా రెండు టెస్ట్‌ల సిరీస్
### -రెండో టెస్ట్‌లోనూ భారీ స్కోర్ నమోదు



సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటికే తొలి టెస్ట్ గెలిచి 1-0తో సిరీస్ ఆధిక్యంలో నిలిచిన సౌతాఫ్రికా.. రెండో టెస్ట్‌లోనూ భారీ స్కోర్ చేసింది. శుక్రవారం కేప్‌టౌన్ వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 4 వికెట్లకు 316 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్(232 బంతుల్లో 21 ఫోర్లు, సిక్స్‌తో 176 బ్యాటింగ్) అజేయ శతకంతో చెలరేగగా.. కెప్టెన్ టెంబా బవుమా(179 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 106) సెంచరీతో రాణించాడు. క్రీజులో ర్యాన్ రికెల్టన్‌తో పాటు డేవిడ్ బెడింగ్‌హమ్(4 బ్యాటింగ్) ఉన్నాడు. పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ అఘా రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్, ఖుర్రామ్ షెహ్‌జాద్ తలో వికెట్ తీసారు. టెంబా బవుమా-ర్యాన్ రికెల్టన్ నాలుగో వికెట్‌కు 235 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. తొలి టెస్ట్ విజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్న సౌతాఫ్రికా.. అదే జోరులో మరో విజయంపై కన్నేసింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(17), వియాన్ మల్డర్(5), ట్రిస్టన్ స్టబ్స్(0) విఫలమైనా.. టెంబా బవుమా, ర్యాన్ సూపర్ బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేసింది. హోరాహోరీగా సాగిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలి టెస్ట్ ఆడిన నసీమ్ షా.. రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.






తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463




## బ్రిటిష్ అకాడమీ అవార్డులకి నామినేట్ అయిన భారతీయ చిత్రం

భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా  దర్శకత్వంలో వచ్చిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వహాకులు.ముంబయి నర్సింగ్ హెూమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్  అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా  ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది

## గేమ్ ఛేంజర్ మూవీతో ఈ అమ్మడు ప్లాన్ చేంజ్ అవుతుందా.?

సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన 'భరత్ అనే నేను' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాతర్వాత చరణ్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. ఆ తర్వాత రామ్ చరణ్ సరసన 'వినయ విధేయ రామ' చిత్రంలో నటించినా.. అది బాక్సాఫీస్ దగ్గర పెద్దగా సక్సెస్ అవ్వలేదు. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో ఈ క్రేజీ బ్యూటీ తిరిగి బాలీవుడ్ కు చెక్కేసింది. అక్కడ వరుసగా సినిమాలు చేసింది. అంతకముందు హిందీలో 'ఎం.ఎస్.ధోని' చిత్రంతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది కియారా అద్వానీ. ప్రస్తుతం హిందీ సినిమాలతోపాటు సౌత్ సినిమాలతో బిజీగా మారిపోయింది. ఇక ఈ అమ్మడు నటించిన గేమ్ ఛేంజర్ సినిమా జనవరి 10మా ప్రేక్షకుల ముందుకు రానుంది.పాన్ ఇండియా మూవీగా రానున్న ఈ సినిమాతో మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకోనుంది కియారా. గేమ్ ఛేంజర్ సినిమా హిట్ అయితే కియారా కెరీర్ టర్న్ అయినట్టే.. తెలుగులోనూ ఈ అమ్మడికి అవకాశాలు వెల్లువెత్తే ఛాన్స్ ఉంది. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన గేమ్ ఛేంజర్ సినిమాలో చాలా మంది నటీనటులు నటిస్తున్నారు. అంజలి సెకండ్ హీరోయిన్ గా చేస్తుంది. అలాగే శ్రీకాంత్, సునీల్, ఎస్ జే సూర్య ఇలా చాలా మంది నటిస్తున్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్..





## ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్

పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.



## యంగ్ హీరోతో ప్రేమలో పడ్డ శ్రీలీల.

తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో సెన్సేషన్ గా మారింది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు తెలుగులో తిరుగులేని హీరోయిన్ గా రాణిస్తుంది. ఇప్పుడు ఏ హీరో చూసిన శ్రీలీలే హీరోయిన్ గా కావాలి అంటున్నారు. అంతలా ఈ అమ్మడి డిమాండ్ పెరిగిపోయింది. పెళ్ళిసందడి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయిన ఈ ముద్దుగుమ్మ తొలి సినిమాతోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆతర్వాత రవితేజ ధమాకా సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది. అంతే ఆ తర్వాత ఈ చిన్నది వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. చేతి నిండా సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయింది ఈ కుర్రాది. యంగ్ హీరోల దగ్గర నుంచి స్టార్ హీరోల వరకు అందరి సరసన నటించింది ఈ అమ్మడు.ఇదిలా ఉంటే సినిమాలైతే వరుసగా చేస్తుంది కానీ హిట్స్ మాత్రం పడటం లేదు. ధమాకా సినిమా తర్వాత శ్రీలీల చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నాయి. ఒక్క భగవంత్ కేసరి సినిమా తప్ప. ఈ సినిమా సూపర్ హిట్ అయినప్పటికీ ఆ క్రెడిట్ అంతా బాలయ్యకే చెందిది. రీసెంట్ గా స్పెషల్ సాంగ్ లో మెప్పించింది. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమాలో కిస్సిక్ అంటూ మెరిసింది ఈ ముద్దుగుమ్మ. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ చిన్నది ప్రేమలో పడిందని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అది కూడా బాలీవుడ్ యంగ్ హీరోతో.. అసలు మ్యాటర్ ఏంటంటే.. శ్రీలీల ఇప్పుడు బాలీవుడ్ లోకి అడుగు పెడుతుంది. త్వరలోనే ఈ చిన్నది హిందీలో ఓ సినిమా చేయనుంది. ఈ సినిమాకు బడా ప్రొడ్యూసర్ కరణ్ జోహార్ నిర్మాతగా వ్యవహరించనున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోగా బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్ నటిస్తున్నాడని తెలుస్తుంది. కాగా ఈ సినిమా ఓ అందమైన ప్రేమ కథగా తెరకెక్కనుందట. ఇటీవల హీరో కార్తీక్ ఆర్యన్ మాట్లాడుతూ.. నేను ఇప్పటికే ప్రేమలో మూడుసార్లు విఫలమయ్యాను. అందుకే నాల్గవసారి మళ్లీ ప్రేమలో పడ్డాను. అయితే ఈసారి ఇంతకు ముందులాగా కాకూడదని కోరుకుంటున్నాను అంటూ.. తన కొత్త సినిమాను అనౌన్స్ చేశాడు. ఈ సినిమాకు ఈ సినిమాకు సమీర్ విద్వాన్స్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాతో శ్రీలీల బాలీవుడ్ లోకి అడుగుపెడుతుంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**